ప్రజాశక్తి

ఆదివారం 15 డిసెంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

- పలుచోట్ల చెదురుమదురు ఘటనలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ : నీటి వినియోగదారు సంఘాల మొదటి దశ ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా శనివారం ప్రశాంతంగా ముగిశాయి. అధికార పార్టీ ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో ఏకపక్షంగా ఎన్నికలు సాగాయి. కృష్ణాజిల్లాలోని 2,316 ప్రాదేశిక నియోజకవర్గాలకు సభ్యుల్లో (టిసి) 2,140 మంది సభ్యులను, 204 నీటి వినియోగదారుల సంఘాల్లో (డబ్ల్యూయుఎ) 200 సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 170 టిసిలు, నాలుగు డబ్ల్యూయుఎల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఎన్నికలకు వైసిపి దూరంగా ఉంది. దీంతో కూటమి పార్టీల మధ్య సర్దుబాటు కుదరడంతో అత్యధిక టిసిలు, డబ్ల్యూయుఎలు ఏకగ్రీవమయ్యాయి. పెడన మండలం నందిగామ, బంటుమిల్లి మండలం పెందుర్రులో అధికార పార్టీ నేతల మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ రెండు చోట్ల ఎన్నికలు వాయిదా వేశారు. నందిగామలో ఎన్నికల అధికారిపై దాడి జరిగిందనే వార్తలు వచ్చాయి. ఈనెల 17న 26 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు (డిసి)ఎన్నికలు జరగనున్నాయి. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలో 1978 ప్రాదేశిక నియోజకవర్గాలకు గాను 1936 కు ఎన్నికలు (మిగతా 2లో)

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు; జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో వెంకయ్యనాయుడు

ఎన్‌టిఆర్‌కు భారతరత్న సాధిస్తాం

- వజ్రోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు
- 'తారక రామం' పుస్తకావిష్కరణ

వార్త మెయిన్‌లో

నేటి నుండి సిపిఎం కృష్ణాజిల్లా 25వ మహాసభ

- అరుణ తోరణాలతో చల్లపల్లి ముస్తాబు
- భారీ ర్యాలీ, బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కృష్ణాజిల్లా 25వ మహాసభకు చల్లపల్లి ముస్తాబైంది. మహాసభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అరుణ తోరణాలతో ఆ గ్రామాన్ని అలంకరించారు. ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు మూడు రోజులపాటు మహాసభ జరుగుతుంది. మొదటి రోజున ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు చల్లపల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద నుంచి ఎటిఎం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. మహాసభ నేపథ్యంలో జమీందారీ పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారక చిహ్నంగా నిర్మించిన అమర స్తూపాన్ని ఆధునీకరించారు. ఎర్ర రంగు అద్దారు. స్తూపం వద్ద, ప్రధాన రహదారుల వెంట, ముఖ్య కూడళ్లను తోరణాలతో అలంకరించారు. ర్యాలీ అనంతరం నాలుగు గంటలకు ఎటిఎం సెంటర్ వద్ద బహిరంగసభ జరుగుతుంది. ఇందుకుగాను సభా వేదికను సిద్ధం చేశారు.

ఆధునీకరించిన అమరుల స్తూపం

సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు అధ్యక్షతన జరిగే ఈ బహిరంగ సభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు చేబ్రోలు అన్నపూర్ణ, మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు డి.ఆర్.కె.ప్రసాద్ తదితరులు ప్రసంగిస్తారు. పార్టీ అభిమానులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పిలుపునిచ్చారు. ఈనెల 16, 17వ తేదీల్లో కామ్రేడ్ మురాల రాజేష్ నగర్ (చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రం)లో ప్రతినిధుల సభ జరుగుతుంది. ప్రతినిధుల సభ ప్రాంగణాన్ని ఎర్ర తోరణాలతో అలంకరించారు. ఈ మహాసభలో గత మూడేళ్లలో జరిగిన కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకోనున్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకుంటారు.



ఎంఎల్‌సి లక్ష్మణరావును గెలిపించండి

- పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ఐ.వెంకటేశ్వరరావు, బి.గోపిమూర్తి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యా రంగ ప్రయోజనాలు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడాలంటే శాసనమండలికి పిడిఎఫ్ ఎంఎల్‌సిలను పంపాల్సిన అవసరం ఉందని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎంఎల్‌సిలు ఐ.వేంకటేశ్వర రావు, బి.గోపి మూర్తి అన్నారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం విజయవాడలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగింది. ఈసమావేశంలో ఐ.వెంకటేశ్వరరావు, బి.గోపి మూర్తి ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో కృష్ణా – గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న కె.ఎస్.లక్ష్మణ రావును గెలిపించాలని పిలుపునిచ్చారు. గత 14 ఏళ్ల కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రయోజనాలను (మిగతా 2లో)

సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలి : సిపిఎం

బిల్లులను పరిశీలించిన బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఆదానీ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు డిమాండ్ చేశారు. విజయవాడ 64 డివిజన్ పాయికాపురంలోని ప్రజాశక్తి నగర్‌లో బాబురావు, సిపిఎం నేతలు శనివారం పర్యటించారు. ఇంటింటికి తిరిగి విద్యుత్ బిల్లులను పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. పెరిగిన విద్యుత్ బిల్లులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నేతల పరిశీలనలో పలు విషయాలు వెల్లడయ్యాయి. గత నెలలో కే. కాంతమ్మ అనే వినియోగదారునికి విద్యుత్ వాడకం లేదు. ఒక్క యూనిట్ కూడా వాడలేదు. ఇతర కారణాల వలన ఊళ్లో లేరు. కరెంటు చార్జీ లేదు. కానీ 3 రకాల సర్దుబాటు చార్జీలు రూ.150 రూపాయలు బిల్లులో వేశారు. ఫిక్స్, కస్టమర్ ఛార్జీలు మరో రూ.35 భారం మోపారు. ఒక్క యూనిట్ కూడా వాడకపోయినా రూ.185 బిల్లు రావటం దారుణం. అలాగే పెద్దిరాజు అనే వినియోగదారుడు 53 యూనిట్లు వినియోగించగా 466 రూపాయల బిల్లు వచ్చింది. అందులో అసలు ఛార్జీలు రూ.126, అదనపు ఛార్జీలు రూ.340, సగటున యూనిట్‌కు రూ.8.79 పడింది. అసలు ఛార్జీల కంటే అదనపు చార్జీలు 215 శాతం ఎక్కువగా వచ్చాయి. అలాగే కన్నయ్య అనే వినియోగదారుడు 119 యూనిట్లు వాడగా, మొత్తం బిల్లు రూ.681. అందులో అసలు బిల్లు రూ.390, అదనపు చార్జీలు రూ.291. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు బి.రమణారావు, సిహెచ్. శ్రీనివాస్, పి.వెంకటరెడ్డి, సాంబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం స్థల పరిశీలన

ప్రజాశక్తి - భవానీపురం : విద్యాధరపురం లేబర్ కాలనీలోని స్టేడియం స్థలాన్ని ఎం.పి. కేశినేని శివనాథ్ (చిన్ని), శాప్ అధ్యక్షుడు రవి నాయుడు శనివారం పరిశీలించారు. స్టేడియం స్థలాన్ని పరిశీలించి, అందులో స్పోర్ట్స్ కాంప్లెక్స్ డెవలప్‌మెంట్ కోసం నిపుణులతో చర్చలు జరిపారు. శాప్ ఎమ్.డి గిరీషా, పాపుల్యస్ గ్లోబల్ ఆర్కిటెక్స్ ప్రతినిధి సిద్ధార్థ్, ఎన్.వి.ఆర్కిటెక్స్ ప్రతినిధి వెంకట్ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల నిర్వహణ చూసుకోవాలి : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 11 ప్రాంతంలో ఉన్న అన్న క్యాంటీన్లలో, త్రాగునీటి సరఫరా వాడుక నీరు, కిచెన్ లో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, భోజనంలో నాణ్యత, ప్రతిరోజు ఇస్తున్న టోకెన్ల వివరాలు నోడల్ ఆఫీసర్లు నిత్యం పర్యవేక్షిస్తూ ఎటువంటి మరమతులు ఉన్న వెంటనే చేయించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన నారా చంద్రబాబునాయుడు గారు ప్రజల కోసం ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఆదివారం జరిగే అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం కార్యక్రమం ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యక్రమం ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండకూడదని, విజయవాడ నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేయాల్సిన వసతుల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈపర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, చీఫ్ సిటీ ప్లానర్ జీవిజీఎస్వి ప్రసాద్, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు సత్య కుమారి, సత్యనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు , మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్వయం సహాయక సంఘాల్లోని ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలని.. తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం గొల్లపూడిలోని డీఆర్‌డీఏ కార్యాలయ సమావేశ మందిరంలో స్వయం సహాయక సంఘాల జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కలెక్టర్ లక్ష్మీశ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా ఆర్థిక సాధికారత లక్ష్యంగా అమలుచేస్తున్న పథకాలను, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే వివిధ పథకాలకు సంబంధించి బ్యాంకు రుణాలు పొందినవారు వ్యాపారాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని, వారి వ్యాపారాల సుస్థిరతకు అన్ని విధాలా సహాయసహకారాలు అందించడం జరుగుతుందన్నారు.

IN THE COURT OF THE HONOURABLE 14th ADDL. DISTRICT JUDGE CUM FAMILY JUDGE AT VIJAYAWADA
F.C.O.P. NO. 603/2023

Between:
Kongithala Lakshmi
@ Chodiboyina Lakshmi
... Petitioner
AND
Kongithala Madhu .... Respondent
To,
Kongithala Madhu, S/o. K. Raju, Hindu, aged 47 years, Resident of D.No.44-14-48, Venkateswara Rao Nagar, Gunadala, NTR District - 520004. Cell: 9966029646. ... Respondent

పై నెంబరు పిటిషన్‌లోని రెస్పాండెంట్ అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ నోటీసు ప్రకటన ద్వారా మీరు ది.23-12-2024న ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

Kongithala Lakshmi
@ Chodiboyina Lakshmi
Petitioner, Vijayawada

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
IA.NO.307/2024 IN DISPUTE NO.55/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER
...PETITIONER/DISPUTANT
AND
MR.PUPPALA VENKATESH
AND OTHERS
...RESPONDENTS/OPPONENTS
To
RESPONDENT/OPPONENT NO.1. Mr. Puppala Venkatesh, S/o.P.Srinivasa rao, A/a.40 Years, Occ:Business, Prop: Mis. Siva Sakthi Logistics, Opp Anil Press, 100 feet Road, Auto Nagar, Vijayawada, Rio. D.No.74-12-3/27, Flat No.FD4, 2nd Floor, V.K.R.Enclave, Road No.3, Near Yoga Centre, Electricity Colony, Patamata, Vijayawada.

పై నెంబరులో మీరు Respondent/Opp No.1 అయి ఉన్నారు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరులో శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను మీరు బుద్ధి పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కనుక పై నెంబరు పిటిషన్ (IA.307/2024) ది.4-01-2025 న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు గానీ వకీలు గారి ద్వారా గానీ పైకోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరులో మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

మొదటిపేజీ తరువాయి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు

ఎంఎల్‌సి లక్ష్మణరావును గెలిపించండి

సాధించడం కోసం పిడిఎఫ్ శాసన మండలి సభ్యులు అనేక పోరాటాలు చేశారని, పలు ఉద్యమాలకు ప్రాతినిధ్యం వహించారని గుర్తుచేశారు. ముఖ్యంగా టీచర్ అప్రెంటిస్ షిప్ రద్దుకు లక్ష్మణరావు నివరధిక దీక్ష చేసి ఫలితం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. 2010, 2015 మెరుగైన పిఆర్‌సిలు, మెరుగైన ఫిట్మెంట్ ఇప్పించడంలో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు చేసిన కృషిని వివరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడటం కోసం కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే 117 జీవోను, పాఠశాలల విలీన ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఒకేచోట ఐదు తరగతులు నిర్వహించి, తల్లిదండ్రుల నమ్మకం పొందే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్ళ పూర్తయిన నేపథ్యంలో జనవరి 5, 6, 7, 8 తేదీల్లో కాకినాడలో జరిగే 17వ రాష్ట్ర మహాసభలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస రావు మాట్లాడుతూ విజయవాడ ఉర్దూ పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఉందని, ప్రమోషన్ల ద్వారా ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న పిఎఫ్ పార్ట్ పేమెంట్ రుణాలు, ఫైనల్ పేమెంట్లు, సరెండర్ లీవ్ బకాయిలు, ఎపిజిఎల్ఐ బకాయిలు, ఇతర అరియర్ బిల్లుల చెల్లింపునకు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర మహాసభ కరపత్రం, ఆదాయ పన్ను కోసం రూపొందించిన సర్క్యులర్‌ను ఆవిష్కరించారు. ఈసమావేశంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎం.కష్ణయ్య, పి.లీల, మచ్చా శ్రీనివాస్, పి.నాగేశ్వరరావు, కె.గంగరాజు, బి.సిహెచ్.సూర్య నారాయణ, డి.హరిప్రసాద్, బి.రెడ్ స్టార్, జె.సుదానంద్, పి.భవానీ, ఎం.లింగా రెడ్డి, షేక్ ప్రైమర్ సాహెబ్, డి.అపర్ణ, జె.గంగరాజు, ఎల్.చంటి, కే.నాగేశ్వరరావు అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి బి.గోపిమూర్తి

నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

జరిగాయి. మరో 42 ప్రాదేశిక నియోజకవర్గాలకు వివిధ కారణాల వల్ల ఎన్నికలు నిర్వహించలేదని సంబంధిత అధికారులు వెల్లడించారు. అలాగే 242 సాగునీటి సంఘాలకుగాను 237 సంఘాలకు ఎన్నికలు జరగగా, మరో ఐదు సంఘాలకు ఎన్నికలు జరగలేదు. ఓటర్ల మధ్య నెలకొన్న విభేధాలు, కాల్వలకు నీరు రావడం లేదని, కూటమి ప్రభుత్వంలోని మూడు పార్టీల్లో ముఠాలు, గ్రూపులు, ఆధిపత్య పోరు కారణంగా పలు ప్రాదేశిక నియోజకవర్గాలకు, అలాగే సాగునీటి సంఘాలకు ఎన్నికలు వాయిదా పడ్డాయి. పలు మేజర్, మీడియం, మైనర్ కెనాల్స్ పరిధిలో టిసి సభ్యులు, డబ్ల్యుయుఎ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలు జరగలేదు. అధికార పార్టీలో స్థానికంగా నెలకొన్న వైరుధ్యాల కారణంగా 21వ నెంబర్ సాగునీటి సంఘానికి సంబంధించిన ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలు జరగలేదు. అలాగే విజయవాడ రూరల్ జక్కంపూడి, కొత్తూరు గ్రామాల పరిధిలోని మేజర్ నెంబర్ 73, 74 కు ఎన్నికలు వాయిదాకు దారితీశాయి. రెడ్డిగూడెం మండలం రంగాపురంలోని సాగునీటి సంఘం నెంబర్ 21కి జరగాల్సిన ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలను ఓటర్లు బహిష్కరించారు. కాల్వకు నీరు రావడం లేదని స్థానిక ఓటర్లు నిరసన వ్యక్తం చేశారు. రంగాపురంలోని డబ్ల్యుయుఎ నెంబర్ 20 రావుల ట్యాంక్ మైనర్‌కు, డబ్ల్యుయుఎ నెంబర్ 51 మైలవరం మండలం గణపవరం తూర్పు ట్యాంక్ మైనర్ టిసిఎస్ ఆరు ఓటర్ల మధ్య విభేదాలు నెలకొన్న కారణంగా అధికారులు ఎన్నికలను నిర్వహించలేదు.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE AT :: NALGONDA
O.S.NO. 483 OF 2019

Between:
Bomma Peddulu and others
...Plaintiffs
And
Ramya Constructions Limited and another **...Defendants**
To
Ramya Constructions Limited rep. by its Director Aluvala Sanjeeva, S/o. Sarangam, age: 42 years, Occ: Director, R/o. H.No.40-6-4A, 1st Floor, Revenue Employees Colony, Mogalrajapuram, Vijayawada.

NOTICE

Take notice that the above named plaintiffs filed a case against you and another for Perpetual Injunction. The said case is stands posted to 26-12-2024 for your appearance before the above said court and you are hereby requested to appear before the above said court on 26-12-2024 at 10-30 a.m. either in person or through advocate. If you fail to appear before the said court on the above said date either in person or through advocate, the matter will be settled exparte.
Hence this notice.

(BY THE ORDER OF THE COURT)
M.V.RAGHAVA RAO
SINGAM SRINIVAS
ADVOCATES: NALGONDA.

NOTICE
BEFORE THE HON□BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.55/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
□MR.PUPPALA VENKATESH AND OTHERS ...OPPONENTS
TO
OPPONENT NO.1: Mr. Puppala Venkatesh, S/o.P.Srinivasa rao, Occ:Business, Prop: M/s. Siva Sakthi Logistics, Opp Anil Press, 100 feet Road, Auto Nagar, Vijayawada. R/o. D.No.74-12-3/27, Flat No.FD4, 2nd Floor, V.K.R.Enclave, Road No.3, Near Yoga Centre, Electricity Colony, Patamata, Vijayawada.
OPPONENT NO.2: Mr. Puppala Madhusudhana Rao, S/o.P.Srinivasa Rao, Occ: Business, Prop:M/s.R.R.Logistics, Vishnuvardhan Road, New R.T.C. Colony, Near Auto Nagar Gate, Vijayawada. R/o. D.No.74-13-33/1, Vishnuvardhan Road, New R.T.C. Colony, Near Auto Nagar Gate, Vijayawada.
OPPONENT NO.3: Mrs. Puppala Sumalatha, W/o.P.Venkatesh, Occ: Business, Prop:M/s.Sony Express Roadways, Opp Anil Press, 100 feet Road, Auto Nagar, Vijayawada. R/o. D.No.74-12-3/27, Flat No.FD4, 2nd Floor, V.K.R.Enclave, Road No.3, Near Yoga Centre, Electricity Colony, Patamata, Vijayawada.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1,2 and 3 of you and 3 others for recovery of Rs.40,86,256/- (Rupees FORTY LAKHS EIGHTY SIX THOUSAND TWO HUNDRED AND FIFTY SIX ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent Nos.1,2 and 3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

ప్రతి ధాన్యపు గింజనీ కొనుగోలు చేస్తాం : మంత్రి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా): రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి కనీస మద్దతు ధర కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.ధాన్యం సేకరణ సక్రమంగా జరగడంలేదని, రైతులకు కనీస మద్దతు ధర కల్పించడం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ధర్నా పూర్తిగా విఫలమైందని మంత్రి అన్నారు. శనివారం ఆయన మచిలీపట్నంలో మాట్లాడుతూ ప్రజల సంక్షేమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న పనుల నుంచి రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో పాలన మొత్తం దోపిడీమయం చేసి రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని, అప్పుడు ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ఇప్పుడు రైతులకు అన్యాయం జరిగిపోతుందని ధర్నాలు చేపట్టటం విడ్డూరంగా ఉందన్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి కనీస మద్దతు ధర కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గత ప్రభుత్వం హయాంలో విధంగా కాకుండా మిల్లులకు ధాన్యం చేరిన 48 గంటల్లోనే వారి ఖాతాలకు నగదు జమ చేస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబానికి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్.కృష్ణ యాదవ్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రతో మాట్లాడుతున్న కొలుసు పార్థ సారథి

క్రీడాకారులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ఫుట్‌బాల్‌లో యూనివర్శిటీ ఛాంప్ 'కెబిఎన్'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈ నెల 10, 11 తేదీల్లో విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాలలో జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర కళాశాలల పురుషుల ఫుట్ బాల్ పోటీల్లో అద్భుతమైన ఆటతీరుతో అత్యధిక గోల్స్ చేసిన తమ కళాశాల జట్టు యూనివర్సిటీ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకుందని కెబిఎన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. ఈ సందర్భంగా ఆదివారం క్రీడాకారులకు అభినందన కార్యక్రమం కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ఫుట్‌బాల్‌లో తమ విద్యార్థులు విజయం సాధించడం తమకెంతో గర్వకారణ మన్నారు. తమ కళాశాల టీం సభ్యులు బి. ప్రేమ్ తేజ, ఎం. లీలా మనోహర్, పి. జాషువా, కె.దీపక్ చందు, బి.దుర్గాప్రసాద్ త్వరలో క్యాలికట్ యూనివర్సిటీ కేరళలో జరగబోయే దక్షిణ భారత అంతర్విశ్వవిద్యాలయాల పురుషుల ఫుట్బాల్ పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. విద్యార్థులను అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరరావును ఎస్.కె.పి.వి.వి హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు అభినందించారు.

నియామకపత్రాలు అందిస్తున్న ఎంఎల్ఎ పార్థసారథి

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిరుద్యోగులు లేని రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఎనికెపాడులో యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ మేళాకు యువత నుండి విశేష స్పందన కనిపించిందని తెలిపారు. ఉద్యోగ మేళాలో మొత్తం 3125 మంది హాజరుకాగా.. 1535 మందికి వివిధ కంపెనీల్లో ఎంపిక అయ్యారని చెప్పారు. మెగా జాబ్ మేళాలో 50 కంపెనీలు పాల్గొని ఉద్యోగ కల్పనకు అవకాశాలు కల్పించారని తెలిపారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు సెలెక్ట్ అయిన వారికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సర్టిఫికెట్ పంపిణీ చేశారు.

నేడు జీ తెలుగు 'పెళ్లి సందడి'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 15న జగ్గయ్యపేటలో జీ తెలుగు ఛానల్ ఆధ్వర్యంలో పెళ్లి సందడి ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని ఛానల్ ప్రతినిధి పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ప్రతి రోజూ సీరియల్స్, ప్రత్యేక కార్యక్రమాలను అందిస్తున్న జీ ఛానల్ ఈ నెల 15న మధ్యాహ్నం 12 గంటలకు జరిగే జీ తెలుగు వారి పెళ్లి సందడి కార్యక్రమం ప్రసారమవుతుందని తెలిపారు. జగ్గయపేటలోని గంటల శకుంతలమ్మ కళాశాల గ్రౌండ్ వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

లోక్ అదాలత్‌లో 10,881 కేసుల పరిష్కారం

• కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జాతీయ లోక్ అదాలత్ నిర్వహణలో భాగంగా శనివారం కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగణాల్లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ల ద్వారా 10,881 కేసులు పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ అరుణ సారిక తెలిపారు. జిల్లావ్యాప్తంగా వున్న అన్ని కోర్టుల ప్రాంగణాలు కలిపి 41 లోక్ అదాలత్ బెంచ్లు ఏర్పాటు చేసి ఈ కేసులు రాజీ ద్వారా పరిష్కరించామన్నారు. వీటిలో 06 బెంచ్ లను మచిలీపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించినట్లు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా 10,047 క్రిమినల్ కేసులు, 244 సివిల్ కేసులు, 327 చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు.మోటార్ వాహన ప్రమాద క్లెయిమ్ లకు గాను రూ. 14.85 కోట్లు లు నష్టపరిహారంగా ఇచ్చుటకు ఇన్సూరెన్స్ 157 అవార్డులు జారీ చేశారన్నారు. మచిలీపట్నం కోర్టులలో 1210 కేసులు, విజయవాడ కోర్టులలో 2489 కేసులు, గుడివాడ కోర్టులలో 1563 , నందిగామ కోర్టులలో 344 , నూజివీడు కోర్టులలో 387 , మైలవరం కోర్టులలో 245 , జగ్గయ్యపేట లో ,1861, బంటుమిల్లి కోర్టులలో 74 కైకలూరు కోర్టులలో 668 , తిరువూరు కోర్టులలో 139 , గన్నవరం కోర్టులలో 281 , అవనిగడ్డ కోర్టులలో 260 , మొవ్వ కోర్టులలో 409,ఉయ్యూరు 351 ,కేసులు పరిష్కరించినట్లు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. రామ కృష్ణయ్య తెలిపారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఇతర న్యాయమూర్తులు, న్యాయ వాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు పాల్గొన్నారు.

కక్షిదారులకు నష్టపరిహారం చెక్కు అందిస్తున్న దృశ్యం

తాడిగడప సెంటర్లో ఆక్రమణలు

రోడ్డు మీద బడ్డీకొట్టు

పెనమలూరు : తాడిగడప సెంటర్లో రాత్రికి రాత్రి పెద్ద రేకుల షెడ్డు కొట్టును ఆక్రమార్కులు ఏర్పాటు చేశారు. తాడిగడప సెంటర్లో ట్రాఫిక్ ఎక్కువ ఉంటుందని పక్క వ్యాపారం చేసుకునే వాళ్ళని డ్రైనేజీ కాలువ వెనకాలే ఉండాలని గతంలో పనిచేసిన కమిషనర్ బస్సు ఆగే సెంటర్లో ఖాళీ చేయించారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంతమంది లోకల్ నాయకుల అండదండతో ఆక్రమించడానికి పూనుకున్నారు. గతంలో కూడా ఇలాగే పెద్ద ఎత్తున ఆ సెంటర్ ఆక్రమిస్తే సిపిఎం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి సబ్‌కలెక్టర్, తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా ఖాళీ చేయించారు. ప్రస్తుతం కొందరు ఆక్రమార్కులు మళ్లీ ఆక్రమాలకు తెరలేపారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఆ కొట్టుని అక్కడి నుంచి వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పిఎఫ్, ఇఎస్ఐ జమ చేయాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : గత నాలుగు సంవత్సరాలుగా పిఎఫ్, ఈఎస్ఐలకు కార్మికుల జీతాలలో నుండి వసూలు చేస్తూ వాటిని జమ చేయకుండా మోసం చేస్తున్న సఫాయి కాంట్రాక్టర్ వద్ద నుండి వసూలు చేయాలని లేని పక్షంలో సమ్మెకు సిద్ధమని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ శానిటేషన్ సఫాయి మహిళా కార్మికులు నల్ల బ్యాడ్జిలతో శనివారం నిరసన తెలిపారు. అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఏఐటియుసి అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ శానిటేషన్ సఫాయి మహిళా కార్మికులు వడ్డాది రమణమ్మ, కనుమూరి విజయలక్ష్మీ, వేల్పుల ధనలక్ష్మీలు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికుల కాంట్రాక్ట్లు చేస్తున్న కాంట్రాక్టర్ 4సం॥ల నుండి పిఎఫ్‌లు, ఇఎస్ఐలు చెల్లిస్తున్నట్లు నమ్మబలికి కట్టకుండ మోసం చేస్తున్నా రన్నారు. తక్షణమే పిఎఫ్, ఈఎస్ఐలను కట్టించాలని లేని పక్షంలో ఈ నెల 17 నుండి సమ్మె చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కె.కోటేశ్వరమ్మ, రాజేశ్వరీ, నాగాంజనేయులు, సుబ్బయ్య, మాతంగి మేరిమ్మ పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ఇంధన పొదుపుపై ర్యాలీ

ఉయ్యూరులో ర్యాలీలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఈఈ కృష్ణనాయక్, ఉద్యోగులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఇంధనం పొదుపుచేయడం భావితరాలకు మదుపు చేయడమే అవుతుందని ఏపీసీపీడీ సీఎల్ ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.కృష్ణనాయక్ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవంలో భాగంగా ఉయ్యూరులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సౌరశక్తిని వినియోగించి విద్యుత్‌శక్తిగా తయారు చేసుకునేందుకు పీఎం సూర్యోఘర్ సోలార్ ఎంతగానో ఉపయోగ పడుతుందని దీనివల్ల డబ్బు ఆదాకావడంతో పాటు మిగులు విద్యుత్ ఉంటే విద్యుత్ సంస్థకు ఇవ్వ వచ్చని కృష్ణనాయక్ అన్నారు. డిప్యూటీ ఈఈ హేమకుమార్, పట్టణ ఏఈ బసవ శాస్త్రులు , రూరల్ ఏఈ నాగేశ్వరరావు, తోట్లవల్లూరు ఏఈ బి.దేవదాసు, ఇతర ఉద్యోగులు ర్యాలీలో పాల్గొని ప్రధాన సెంటర్లో కొద్దిసేపు మానవహారం ఏర్పాటుచేశారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : పియం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చల్లపల్లి డిఈఈ (ఆపరేషన్) నాగమల్లేశ్వరరావు విద్యుత్ దారులకు సూచించారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక సబ్ స్టేషన్ నుండి ప్రధాన కూడలి మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు విద్యుత్ సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పులి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ డిఈ పులి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ పొదుపులో భాగంగా స్టార్ రేటింగ్ గృహోపకరణములు ఉపయోగించాలని తెలిపారు. పిఎం పథకంలో సోలార్ ఎనర్జీ ప్లానర్స్ ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం రాయితీ అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఏం పాండురంగారావు, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల ఏ ఏ ఓలు మరియు సిబ్బంది పాల్గొన్నారు

సూర్యనారాయణ మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : వేకనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోగాది సూర్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అందె శ్రీరామ్ మూర్తి సంతాపం తెలిపారు. సూర్య నారాయణ.. మండలి వెంకట కృష్ణారావు సహ చరుడుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని నిరంతరం పరితపించేవారని అన్నారు. ఆయన మతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని తెలిపారు. సూర్యనారాయణ మతి పట్ల సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు

నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలంలో శనివారం జరిగిన నీటి సంఘాలు, చెరువు సంఘాల పాలకవర్గాల ఎన్నికల్లో అన్ని సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. అన్ని సంఘాలకు టిడిపి మద్దతుతో ఒక్కొక్కరే నామినేషన్ వేయటంతో అన్ని సంఘాల పాలకవర్గాలు ఏకగ్రీవమైనట్లు అధికారులు తెలిపారు. కంచికచర్ల మండలంలోని ఆరు సంఘాలకు ఎన్నికైన సభ్యులను నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య కంచికచర్ల మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు అభినందించారు. కంచికచర్ల సంఘానికి అంచా శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్‌గా గూడవల్లి శ్రీనివాసరావు బత్తినపాడు సంఘానికి నన్నపనేని లక్ష్మీ వైస్ ప్రెసిడెంట్‌గా గొర్రిముచు జోజి గని అత్కూరు సంఘానికి ప్రెసిడెంట్ యరమస శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్‌గా బండారుపల్లి కోటేశ్వరరావు గండేపల్లి ప్రెసిడెంట్ షేక్ సైదా మియా, వైస్ ప్రెసిడెంట్ దగ్గుబాటి మధు, గొట్టుముక్కల ప్రెసిడెంట్‌గా గోగినేని కాళేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా గోనేపల్లి పెదనాగేశ్వరరావు, మొగులూరు సంఘం ప్రెసిడెంట్ కూసు మొల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా నసరత్ పాషా కంచికచర్ల చెరువు సంఘం అధ్యక్షులుగా కనగాల నరేంద్ర ఉపాధ్యక్షులు జూలూరి శ్రీనివాసరావు, గొట్టుముక్కల చెరువు సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా గోగినేని కోటి రామయ్య, పరిటాల చెరువు సంగం అధ్యక్షులుగా గణపనేని సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా మంగళగిరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వత్సవాయి : రైతు సమస్యలపై తన వంతు కృషి చేస్తానని నీటి సంఘం డైరెక్టర్ కాకనబోయిన లింగారావు అన్నారు. శనివారం మండలంలోని మంగోల్లు వీరభద్రుని పాలెం గ్రామ పరిధిలో నీటి సంఘం డైరెక్టర్‌గా సిపిఎం తరపున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమస్యలపై నిరంతరం పని చేస్తానని, రైతులకు సాగునీరు అందించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, జగ్గయ్యపేట మండల సిపిఎం మండల కార్యదర్శి నాగమణి, పార్టీ సభ్యులకు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. **మైలవరం :** శనివారం నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఒక గణపవరం తప్ప మిగతా అన్నిచోట్ల ప్రశాంతంగా జరిగాయి. గణపవరంలో ఎన్నిక సందర్భంగా హై డ్రామా చోటుచేసుకుంది. టిడిపిలో రెండు వర్గాల మధ్య పోరు కాస్త ఎన్నిక వాయిదాకు దారితీసింది. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమవగా వైసిపి, టిడిపి తరపున నాయకులు పోటీ చేసేందుకు ఎన్నిక కేంద్రానికి చేరుకున్నారు. వైసిపి ఆరు, టిడిపిలో ఒక వర్గం నాలుగు వార్డులకు నామినేషన్లు వేశారు. టిడిపిలో మరో వర్గం వారు ఎన్నికలకు సంబంధించి తమకు సమాచారం ఇవ్వలేదని, గ్రామంలో టాం టాం వేయించలేదని, అధికారులపై వాదనకు దిగారు. అక్కడే ఉన్న వైసిపి, టిడిపిలోని మరో వర్గం వారు ఎన్నిక నిర్వహించాలని పట్టుపట్టారు. దీంతో ఇరువర్గాల మధ్య రెండు గంటలకు పైగానే వాదోపవాదాలు జరిగి తోపులాటకు దారి తీసింది. సమయం దాటిపోతున్నా ఎన్నిక నిర్వహించడం లేదని, నామినేషన్ వేసిన స్లిప్పులు ఇవ్వటం లేదని వైసిపి వారు రిటర్నింగ్ అధికారి ఆనంద కుమారిని ప్రశ్నించారు. దీంతో సమయం దాటిపోవటంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి ప్రక్రియ త్వరలో ప్రకటిస్తానని రిటర్నింగ్ అధికారి ఎస్.ఆనంద కుమారి తెలిపారు. దీంతో ఎన్నిక వాయిదా పడింది. ఓడిపోతామని భయంతోనే ఎమ్మెల్యే వసంత వర్గం కావాలని ఎన్నికను వాయిదా వేయించారని వైసిపి వారు ఆరోపిస్తున్నారు. 13 మైనర్ ఇరిగేషన్, ఆరు మేజర్ ఇరిగేషన్లకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తాసిల్దార్ బాలకష్ణారెడ్డి తెలిపారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలంలో నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చెదురుమదురు సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు తహశీల్దారు సుశీల దేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 180 టీసీలు ఉండగా వాటిలో 48 మేజర్ ఇరిగేషన్, 132 మైనర్ ఇరిగేషన్లున్నాయి. వీటిలో రంగాపురంలో గల రావులచెరువు ట్యాంకు ఎన్నికకు సంబంధించి వైసిపికి మెజార్టీ ఉండటంతో టిడిపి వర్గం వారు ఎన్నిక నిర్వహించేందుకు అడ్డు తగిలారు. దీంతో వాగ్వివాదం జరగ్గా ఎన్నిక వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. జంట కుంటల చెరువుకు ఆరు టీసీలు ఎన్నికలు జరిగాయని, అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు జరగలేదని, వీటిని కలెక్టర్ ఆదేశాల మేరకు ఏం చేయాలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. **జగ్గయ్యపేట:** పార్టీ జెండా విషయమై చెలరేగిన గొడవలో వైసిపి కార్యకర్తలు దాడి చేశారని టిడిపి నాయకులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం... మండలంలోని వేదాద్రి గ్రామంలో వైసిపి అల్లరిముకలు మూడు సేవ, మూడు నాగేశ్వరరావు, బాణావతి వెంకటేశ్వర్లు, టిడిపి దిమ్మెను ధ్వంసం చేయడానికి ప్రయత్నించగా అడ్డుగా వెళ్లిన బాణావత్ ఆదిలక్ష్మి అనే టిడిపి కార్యకర్తని అసభ్య పదజాలంతో దూషిస్తూ నెట్టి వేయగా కింద పడిపోయింది. మరలా జెండాను కాల్చేందుకు ప్రయత్నించగా ఆదిలక్ష్మి అడ్డు రావడంతో మళ్లీ గొడవ చెలరేగింది. దీంతో వైసిపి నాయకులు టిడిపి నాయకులు ఆదిలక్ష్మి, తన తమ్ముడు భూక్యా శ్రీకాంత్‌పై దాడికి దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి రాగా వైసిపి నాయకులపై టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. **తిరువూరు :** తిరువూరు మండలంలో జరిగిన నీటి సంఘాల ఎన్నికలు ఓటింగ్ లేకుండా ఏకగ్రీవంగా జరిగాయి. మొత్తం 16 మైనర్ ఇరిగేషన్లకు, 6 ఎన్‌ఎస్‌పి మేజర్లకు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఒకొక్క నీటి సంఘానికి పాలక సభలను ఎన్నుకునేందుకు అన్నిచోట్ల ఒక్కొక్క నామినేషన్ మాత్రమే రావటంతో అధికారులు ఏకగ్రీవంగా ప్రకటించారు. అనంతరం జనరల్ బాడీ సమావేశం నిర్వహించి గెలుపొందిన సభ్యులలో నుండి అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. ఎన్‌ఎస్పి మేజర్ తిరువూరుకు గుర్రం నరసింహారావు ముష్టికుంట్ల మేజరుకు గంద్ర ప్రసాద్, రామన్నపా లెం మేజరుకు తాళ్లూరి రవిశంకర్ ప్రసాద్, లక్ష్మీపురం మేజరుకు మోరంపూడి వెంకటేశ్వరరావు, మునుకుళ్ళ మేజరుకు కర్నాటి పాపిరెడ్డి, ఎర్రమాడు మేజరుకు బోడెంపూడి మధుసూదన్‌రావులు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. **విస్సన్నపేట :** విసన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి సంఘాల ఎన్నికలు శనివారం నిర్వహించారు. మండలంలోని పెద్ద పంచాయతీ అయిన పుట్రేల, విస్సన్నపేటతో పాటు మిగిలిన పంచాయతీల్లో కూడా నీటి సంఘాల సభ్యులను, అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విస్సన్నపేట గ్రామం బుద్ధవరపు చెరువు అధ్యక్షులుగా నెక్కళపు సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా గద్దల బాబురావు అమ్మవారి చెరువు అధ్యక్షులుగా నాదెళ్ల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులుగా నక్కలకు బిక్షాలరావు పూర చెరువు అధ్యక్షులుగా బిళ్ళ ఏడుకొండలు ఉపాధ్యక్షులుగా తిరుమల శెట్టి నాగేశ్వరరావు కొత్తచెరువు అధ్యక్షులుగా చిట్టూరి సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా నెక్కళపు చెన్నారావు పుట్రేల గ్రామం ఎన్‌ఎస్పి కాలువకు సంబంధించి అధ్యక్షులుగా తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన రాయల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా నూతిపాడు గ్రామానికి చెందిన కుక్కడపు కృష్ణార్జున రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో జరిగిన ఎన్నికల్లో ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి అయిందని ఎన్నికల అధికారులు తెలిపారు. **నందిగామ :** శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ఎకగ్రీవంగా జరిగాయి. నందిగామ మండల పరిధిలో 9 సంఘాలు, చందర్లపాడు మండల పరిధిలో 8 నీటీ సంఘాలకు ఎన్నికలు ఎకగ్రీవంగా జరిగాయి. ఇక నందిగామ డిసి కమిటీ చైర్మన్‌గా రాటకోండ చంద్రశేఖర్, చందర్లపాడు మండల పరిధిలో డిసి చైర్మన్‌గా కోట వీరబాబు ఎన్నిక కూడా లాంచనప్రాయమే. ఎన్నికలు ఎకగ్రీవాల కోసం కూటమి నేతలతో ముందుగానే ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చర్చించారు. అందరి సహకారంతో శనివారం సాగునీటి సంఘాల ఎన్నికలు ఎకగ్రీవమయ్యాయి. **నందిగామ :** నీటి సంఘాల, వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలను నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ పరిశీలించారు. శనివారం జరిగిన వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్‌ఎస్‌పి మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించిన ముప్పాళ, తుర్లపాడు, లచ్చపాలెం, మునగచెర్ల, కె.కండ్రిక పోలింగ్ బూత్‌లను పరశీలించారు. నందిగామ డివిజన్ పరిధిలో మొత్తం 75 వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు సంబంధించి ఎలక్షన్స్ జరిగాయి. నందిగామ తహశీల్దారు సురేష్, చందర్లపాడు తహసీల్దార్లు పాల్గొన్నారు.

మైలవరంలో ఎన్నికలు జరుగుతున్న దృశ్యం

కంచికచర్ల చెరువు సంఘం పాలకవర్గ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఎన్నిక పత్రాలు అందజేస్తున్న అధికారులు

సెమీ క్రిస్మస్ వేడుకలలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పాత బైపాస్ గ్యాస్ కంపెనీ రోడ్డు, మాగల్లు గ్రామం నందు శుక్రవారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. సంఘస్తులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, దైవ సేవకులు జిడిఎంఎం ప్రసాద్, కూటమి నాయకులు ఎపి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ నెల అంటేనే సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. జిడిఎం కాలేజ్ అధినేత జి.వి.ప్రసాదరావు, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

సామాజిక న్యాయమే ధ్యేయం : సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : విజయవాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నేతలతో ఏపీ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కలిసి పాల్గొన్నారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలియజేస్తూ రాష్ట్రమంతటా మద్యం షాపులలో వెనుకబడిన గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించింది కూటమి ప్రభుత్వమని అన్నారు. వీరంకి గురుమూర్తి పలుమార్లు ఉమ్మడి కృష్ణా జిల్లా బిసి సెల్ అధ్యక్షులుగా పార్టీ బలోపేతానికి కషి చేశారన్నారు.

17న సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - తిరువూరు : విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈనెల 17న తిరువూరులో వినియోగదారుల సమస్యల పరిష్కారం ఫోరం ఆధ్వర్యంలో తిరువూరులో విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనా రాయణ తెలిపారు. ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరువూరు సూర్య మినీ ఫంక్షన్ హాల్‌లో జరిగే సదస్సుకు ఫారం అధ్యక్షుడు విక్టర్ ఇమ్మానియేల్ సభ్యులు, ఏపీఎస్పీడీసీఎల్, అధికారులు పాల్గొంటారని తెలిపారు. వినియోగదారులు తమ సమస్యలు ఫోరం దృష్టికి తెచ్చి త్వరిత గతిన పరిష్కారం పొందొచ్చని సూచించారు.

నేడు మధుమేహ రోగులకు పరీక్షలు

ప్రజాశక్తి - తిరువూరు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం తిరువూరులో మధుమేహ రోగుల ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జెవివి పట్టణ అధ్యక్షుడు కె.పాపారావు తెలిపారు. రక్తపోటు, మధుమేహం, మూర్ఛ వ్యాధిగ్రస్తులకు తిరువూరు నాగార్జున స్కూల్ ఆవరణలో నిర్వహించే వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఆస్టర్ రమేష్ హాస్పిటల్ అండ్ చైతన్య ఆర్థోకేర్ హాస్పిటల్ విస్సన్నపేట వారు సంయుక్తంగా స్థానిక విసన్నపేట చైతన్య ఆర్థోకేర్ హాస్పిటల్‌లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరానికి న్యూరో, ఆర్థో, గుండె, శ్వాసకోశ, మెదడుకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉండి షుగర్, బిపి, ఈసీజీ, 2 డి ఎకో, పి ఎఫ్ టి వంటి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. 300 మందికి పైగా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని పెద్దపెద్ద కార్పొరేట్ హాస్పిటల్లో ఉన్న వైద్యులు ఇక్కడికి వచ్చి ఉచితంగా పేద ప్రజలను చూడటం గొప్ప విషయం అనిచైతన్య ఆర్థోకేర్ వైద్యులు డాక్టర్ చైతన్య అన్నారు.

సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - కంచికచర్ల : ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించే డిసెంబర్ 17న కంచికచర్ల ఎన్.జి.ఒ హోమ్‌లో జరిగే అవగాహన సదస్సు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం కంచికచర్లలో ఆటో కార్మికులతో కలిసి సదస్సు గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంచికచర్లలో గల పలు ఆటో స్టాండ్ల వద్ద కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సదస్సుకు స్థానిక సిఐ డి.చవాన్, నందిగామ ఆర్టీఓ యం.పద్మావతి, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె.దుర్గారావు, ఎస్సై రాజు తదితరులు హాజరౌతారన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల సబ్ - ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.రాజు, సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, మండల కార్యదర్శి బి.భూషణం, మండల ఆటో యూనియన్ నాయకులు నాగరాజు, బుజ్జి, మరియాదాసు, మల్లేశ్వరరావు, శివరాం, ప్రభాకర్, వెంకటేశ్వరరావు, భగవాన్, చౌరి, అశోక్, బాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

అందుబాటులోకి గేమ్ యాప్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రాఫ్టన్ ఇండియా ఆధ్వర్యంలో దేవ్‌సిస్టర్స్ సహకారంతో రూపొందించిన తాజా క్యాజువల్ మొబైల్ యాప్ 'కుకీరన్ ఇండియా' ప్రస్తుతం ఆండ్రాయిడ్, ఐఓఎస్‌లో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉందని క్రాఫ్టన్ ఇండియా పబ్లిషింగ్ హెడ్ మిథాలీ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని క్రాఫ్టన్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. భారతీయ ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ గేమ్‌లో గులాబ్ జామూన్, కాజు కట్లీ కుకీలతో సహా ఐకానిక్ ఇండియన్ స్వీట్‌ల నుండి ప్రేరణ పొందిన ప్రత్యేక పాత్రలు ఉన్నాయన్నారు. ఈ యాప్ గేమ్‌లో స్థానికతకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేకమైన ఈవెంట్‌లను కలిగి ఉండటంతో పాటు టినీ తబలా, ప్యారెట్ దాదా వంటి పెట్స్ ఉన్నాయని చెప్పారు.

గన్నవరం రైల్వేస్టేషన్లో
సమస్యల కూత

- కనీస సదుపాయాలు లేక ప్రయాణీకుల ఇబ్బందులు
- కేవలం నాలుగు మెమో రైళ్లే హాల్ట్

ప్రజాశక్తి-గన్నవరం: నియోజకవర్గ కేంద్రంలోని గన్నవరం రైల్వేస్టేషను ప్రయాణీకుల ఆదరణ కరవైంది. రైల్వే స్టేషన్ గ్రామానికి దూరంగా ఉండడం, కనీస సదు పాయాలు లేకపోవడంతో రైలు ప్రయాణం పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో ఇక్కడే ఆగే రైళ్లను కూడా కుదించారు. ప్రస్తుతం ఈ స్టేషన్లో రోజుకు నాలుగు మెమో రైళ్లు మాత్రమే ఆగుతున్నాయి. కనీస ఆదాయం కూడా రావడం లేదనే సాకుతో ఈ స్టేషన్' అభివద్ధిని రైల్వేశాఖ పూర్తిగా విస్మరించింది. దీంతో రైల్వేస్టేషన్ సమస్యలతో కునారిల్లుతోంది. ఇప్పటికై నా రైల్వేశాఖ స్పందించి స్టేషనును అభివద్ధి చేసి ఎక్కువ రైళ్లకు ఇక్కడ హాల్ట్ సదుపాయం కల్పిం చాలని ప్రయాణికులు కోరుతున్నారు. దీనివల్ల ప్రయాణికుల ఆధరణ పెరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బ్రిటీష్ హయాంలోనే నిర్మాణం చెన్నై-హౌరా రూటులోని గన్నవరం రైల్వే స్టేషన్ ను బ్రిటీష్ పాలకుల కాలంలో నిర్మించారు. గతంలోఈ రైల్వేస్టేషను ప్రయాణి కుల ఆదరణ బాగానే ఉం డేది. రోజుకు సగటున పది రైళ్ల వరకు ఇక్కడే ఆగేవి. విశాఖపట్నం, తిరు పతి, విజయవాడ, రాజ మండ్రి, కాకినాడకు రైళ్లు అం దుబాటులో ఉండేవి. ప్రయా ణికుల ఆదరణకు అనుగుణం గా రైల్వేస్టేషన్లో సదుపా యాలు అందుబాటులోకి రాలేదు. ఇటీవల కాలం లో పుటెవర్ బ్రిడ్జి నిర్మాణం, మైనర్ మరమ్మ తులు మినహా పెద్దగా మార్పులు జరగలేదు. కనీస తాగునీటి వసతులు లేకపోవడం, మరుగుదొడ్ల నిర్వహణ లోపం కారణంగా మూలనపడ్డాయి.

రైల్వేస్టేషన్ ప్రధాన భవనం : రైల్వే స్టేషన్కు వెళ్లే రోడ్డు గోతులమయంగా మారి, ఇరువైపులా దట్టంగా ముళ్ల కంచెలు పెరిగాయి. వీధిలైట్లు కూడా సక్రమంగా వెలగకపోవడం వల్ల రాత్రివేళలో రైల్వేస్టేషన్కు వచ్చేందుకు ప్రయా ణికులు భయపడే పరిస్థితి నెలకొంది.

నాలుగు రైళ్లకే హాల్ట్ : ప్రయాణికుల ఆదరణ లేకపోవడంతో గత పదేళ్లలో ఇక్కడే ఆగే రైళ్ల సంఖ్య పది నుంచి నాలుగుకు పడిపోయింది. ఉదయం కాకినాడ, రాజమండ్రి నుంచి విజయవాడ వచ్చే మెమో రైళ్లు ఒక నిమిషం పాటు ఇక్కడ ఆగుతున్నాయి. సాయంత్రం విజయవాడ నుంచి కాకి నాడ, రాజమండి వెళ్లే మెమో ట్రైన్లు ఆగుతు న్నాయి. ఈ రైళ్లలో రోజుకు 30 నుంచి 50 మం ది మాత్రమే ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని స్టేషన్ అధికారులు చెబుతున్నారు. జనరల్ టికెట్ల విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం

ప్రయాణికులు లేని స్టేషన్

రోజుకు రూ.500 కూడా ఉండడం లేదని అంటున్నారు. అయితే కూతవేటు దూరంలో ఉన్న విజయవాడ రైల్వేస్టేషన్పై పెరుగుతున్న ప్రయాణికుల భారాన్ని తగ్గించేం దుకు శాటిలైట్ స్టేషన్గా దీనిని ఆధునీకరించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అం దుకు అనుగుణంగా అమత్ భారత్ పథకం ద్వారా ఈ స్టేషన్ ను అభివద్ధి చేసి ఎక్స్ప్రెస్, సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్లకు హాల్ట్ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు. ఈ దిశగా రైల్వే స్టేషన్ ను తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు ప్రయత్నాలు చేయాలని కోరుతున్నారు. రైల్వేస్టేషన్కు వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు దూరం లోపలికి ప్రయాణించాలి. గన్నవరం - అగి రిపల్లి ఆర్అండ్బి రోడ్డులో రైల్వే ఫ్లై ఓవర్ నిర్మించి నప్పటికీ ప్రయాణికుల సౌకర్యార్థం మెట్ల మార్గం మాత్రం ఏర్పాటు చేయలేదు.

పనిచేయని మరుగుదొడ్లు

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత : ఎంఎల్ఎ

క్రీడాకారులకు పతకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్రంలో క్రీడల అభివద్ధికి సిఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని, మౌలిక వసతులు కల్పిస్తూ క్రీడలను ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియం ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ 44వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్లో బహుమతులు సాధించిన క్రీడా కారులకు పతకాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అందజేశారు. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ కోటాను పెంచుతూ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం మంచి నిర్ణయమన్నారు. తొలుత రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు క్రీడాకరులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

అన్న ప్రసాద వితరణ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-మోపిదేవి : స్వామి మాలదారులకు అన్న ప్రసాదాన్ని భక్తి భావంతో అందించాలని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన మోపిదేవిలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్య అన్నదానశాలలో మాలదారులకు గత కొద్ది రోజుల నుంచి వేరుగా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామి మాలదారులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కేంద్రాన్ని శనివారం డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాలదారులకు కొద్దిసేపు స్వయంగా అన్న ప్రసాదాన్ని వడ్డించారు.

లక్ష్మయ్య జీవితం ఉపాధ్యాయులకు ఆదర్శం

గన్నవరం మండలంలో...

చెన్నుపాటి లక్ష్మయ్య చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పిస్తున్న కనకారావు, తదితరులు

ప్రజాశక్తి-గన్నవరం : చెన్నుపాటి లక్ష్మయ్య జీవితం ఉపాధ్యాయులకు ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం బాపులపాడు మండల సిఐటీయు భవనంలో అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్యకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు పి. జగతి అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి వెలమర్తి రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సహ అధ్యక్షులు భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, ట్రెజరర్ బి. నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కే. భగీరధి తో పాటు మండల కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ సమావేశంలో చెన్నుపాటి లక్ష్మయ్య జీవితం, ఆయన చేసిన త్యాగాలు, ఉపాధ్యాయ ఉద్యమానికి అందించిన సేవలను విస్తతంగా చర్చించారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం ఆయన చేసిన నిరంతర పోరాటం, సమాజ సేవలో చూపించిన నిబద్ధతను సభ్యులు కొనియాడారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అవనిగడ్డ మండల శాఖ ఆధ్వర్యంలో చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభ నిర్వహించారు. శనివారం సంఘ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు మాట్లాడుతూ ఈనాడు అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు యూనియన్లు పెట్టుకోవడానికి ప్రధాన కారకులు చెన్నుపాటి లక్ష్మయ్య అని తెలిపారు. 1951లో సంఘం పెట్టారని ఆనాటి ప్రభుత్వాలు రద్దు చేసిన సమయంలో ఆయన కోర్టుకు వెళ్లి సంగం పెట్టుకునే హక్కును సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్ శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజశేఖర్, అవనిగడ్డ మండల అధ్యక్షులు కే జీవేంద్రరావు, బి శివ నాగేశ్వరరావు, సింహాద్రి శ్రీనివాసరావు, వి రాంబ్రహ్మం, వివి వి గోవిందరావు, ఎం పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

డోకిపర్రులో వేడుకగా ధ్వజారోహణం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవ స్థానంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి నవమ వార్షిక సాలకట్ల బ్రహ్మో త్సవాలను పురస్కరిం చుకుని రెండో రోజైన శనివారం ధ్వజారోహణ కార్యక్రమం వేడుకగా జరిగింది. ఉద యం ఎనిమిది గంటల ఐదు నిమిషాల నుంచి ఎనిమిది గంటల 30 నిమిషాల మధ్య ధ్వజారోహణ కార్యక్రమాన్ని వేదపండితులు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీ వీ కష్ణారెడ్డి, సుధా రెడ్డిల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు నిర్వాహకులు పీ వీరారెడ్డి, విజయ లక్ష్మి, కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, దంపతులు, పి ప్రసన్న, పి. వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ధ్వజారోహణలో భాగంగా గరుత్మంతుడి రూపాన్ని ఆలయ ధ్వజస్తంభానికి ఆరోహణం చేశారు.భక్తుల దర్శన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు డోకిపర్రు గ్రామంలో శేష, హంస వాహనాల్లో విహరించి భక్తులను అలరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం గజవాహనోత్సవం, విశేష తిరుమంజనం, రథోత్సవం, ఊంజల సేవ, గరుడోత్సవం, ఆస్థానం, ఏకాంత సేవలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

బాధితుడికి కూరగాయలు, బియ్యం అందిస్తున్న దృశ్యం

అగ్నిప్రమాద బాధితుడికి సాయం

ప్రజాశక్తి-కోడూరు : అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయుడుగా నిలిచిన ఆకురాతి సాంబయ్యకు కోడూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ శాఖ సభ్యులు చేయూత అందించారు. శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఉన్న పూరి గుడిసెను కోల్పోయి కట్టుబట్టలతో నిలిచిన సాంబయ్య కు శనివారం మచిలీపట్నం రెడ్ క్రాస్ సొసైటీ వారు అందించిన గహ ఉపకరణ వస్తువులు, కోడూరు మండల శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు సౌజన్యంతో 25 కేజీల బియ్యం కూరగాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, శాఖ సభ్యులు, కొండవీటి సురేష్, రేపల్లె యోగ ప్రకాష్, మోపిదేవి జ్యోతి స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

3320వ రోజుకు స్వచ్ఛ సుందర చల్లపల్లి

ప్రజాశక్తి-చల్లపల్లి : సంపూర్ణ స్వచ్ఛత ఆదర్శనీయంగా నిలుస్తుందని స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ ఆర్ కే ప్రసాద్ అన్నారు. శనివారంతో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం 3,320 రోజుకు చేరుకుంది. స్వచ్ఛ కార్యకర్తలు చల్లపల్లిలోని అమరావతి రాజా పాలెస్, ఎస్సీ కాలనీ పరిసరాలను శుభ్రం చేశారు. రహదారి వనంలో పిచ్చి మొక్కలు, చెత్త తొలగించారు. సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ పద్మావతి రోడ్డు పక్కన గోడలపై ఆహ్లాదకరమైన చిత్రాలు తీర్చిదిద్దారు.

నేడు పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం

ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి కొలుసు పార్థసారథి

ఏర్పాట్లను పర్యవేక్షించిన గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పొట్టి శ్రీరాములు బలిదానం చేసిన డిసెంబర్ 15వ తేదీన ఆయన గౌరవార్థం ఆత్మార్పణ దినంగా నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. విజయ వాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లను సమాచార గహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శనివారం పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించనున్నారు. మీడియా, గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను మంత్రి కోలుసు పార్థసారథి పర్యవేక్షించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా ప్రభుత్వం ప్రకటించిందని ఆదివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారికంగా కార్యక్రమాలు నిర్వహిం చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, సబ్ కలెక్టర్ కావూరి చైతన్య, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ పాల్గొన్నారు.

కరెంటు బిల్లులు దహనం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం కంభంపాడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం మెయిన్ సెంటర్లో కరెంట్ బిల్లులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సభ్యులు జెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు కరెంటు ఛార్జీలను పెంచమని అలానే విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టమని ప్రజలకు రైతులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆరు నెలలు గడవకముందే ప్రజలపై రైతులపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. పెంచిన విద్యుత్ ఛార్జీల వల్ల ప్రజలపై రూ.17 వేల కోట్లు భారం పడుతుందని అన్నారు. గతంలో కట్టిన కరెంటు బిల్లులకు ఇప్పుడు అదనంగా వసూలు చేయడం ప్రజలను నమ్మించి మోసం చేయడమేనని అన్నారు. ట్రూ ఆఫ్ ఛార్జీలు సర్దుబాటు పేరుతో ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు ప్రభుత్వం ప్రజలపై అదనంగా మోపుతున్న అన్ని రకాల ఛార్జీలను తగ్గించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కంభంపాడు గ్రామ శాఖ కార్యదర్శి రావుల రామకృష్ణ నాయకులు వి.నాగరాజు, వి.కేశవులు, పి.రామారావు, లక్ష్మణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం కేసులో జరిమానా

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యంకు సంబంధించి 45 కేసులకు శనివారం జరిగిన మెగా లోకదాలత్‌లో జరిమానాలు విధించి కేసులు కొట్టి వేసినట్లు జరిగిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ అశ్రఫున్నిసా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడినా, గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న 45 కేసులు నందిగామ కోర్టులో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో హాజరు పరిచినట్లు తెలిపారు. జరిమానా విధించి కొట్టివేసినట్లు వివరించారు. 45 కేసులకు గానూ రూ.2,43,550ల నగదు జరిమానా ప్రభుత్వానికి చెల్లించినట్లు తెలిపారు.

లోక్ అదాలత్‌నిర్వహిస్తున్న దృశ్యం

పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించండి : సిఐటియు

మాట్లాడుతున్నకమల

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : 2025 మార్చిలో కృష్ణా - గుంటూరు ఉమ్మడి జిల్లాల, శాసనమండలి గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికల్లో కె.ఎస్. లక్ష్మణరావును గెలిపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి, ఎ ఎ.కమల కోరారు. పెనుగంచిప్రోలు మండలం సిఐటియు సమావేశం టి.సత్యవతి అధ్యక్షతన, సిఐటియు కార్యాల యంలో నిర్వమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పిడిఎఫ్ ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావును ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, కార్మిక, ప్రజా సంఘాలన్నీ బలపరుస్తున్నాయన్నారు. 2007 నుండి రాజ్యాంగ విలువలకు కట్టుబడి, పిడిఎఫ్‌లో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, రైతులు, నిరుద్యోగులు, మహిళలు, స్కీం వర్కర్లైన, అంగన్వాడీలు, ఆశ మధ్యాహ్నం భోజనం పథకాలలో పనిచేసే వారి సమస్యలతో పాటు, కార్మిక వర్గం ఉద్యోగ వర్గం, విద్యార్థులు, యువజనులు, వివిధ సామాజిక వర్గాల సమస్యలు ఏవి ఉన్నప్పటికీ, శాసనమండలిలో లేవనెత్తుతూ, బయట జరిగే ఉద్యమాలకు మద్దతు ఇస్తూ పనిచేస్తున్నారన్నారు. ఈ కృషిని కొనసాగించడానికి ఉద్యోగ కార్మికుల సంపూర్ణ మద్దతివ్వాలని కోరారు. మండలంలో ఎంఎల్‌సి ఓట్ల చేర్పింపు ప్రక్రియకు, తోడ్పాటు, సహకారం అందించిన నాయకులకు, కార్యకర్తలకు, ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మణరావును గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి, దారా నాగేశ్వరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు, పి.సుజాత మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు రాణి, వరలక్ష్మి, స్కూల్ స్లీపర్ యూనియన్ నాయకులు శ్రావణి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, బత్తుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పేట మున్సిపల్ వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఊర చెరువు బుద్ధ విహార్ వద్ద ఉన్న వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నట్లు జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పట్టణంలోని ఊర చెరువును శనివారం కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ఇటీవల చెరువులో నీటిలో విపరీతంగా పెరిగిన తూటు కాడను తొలగించారని, తొలగించిన తూటుకాడను వాకింగ్ ట్రాక్‌పై పడవేయటంతో వాటిని తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఊర చెరువు వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేయడంతోపాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాకింగ్ ట్రాక్‌కు రెండువైపులా ఆహ్లాదకరంగా పచ్చదనాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మున్సిపల్ వాకింగ్ ట్రాక్‌ను దశలవారీగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. వచ్చిన వాకర్స్‌కి కూర్చోవడానికి వీలుగా బెంచీలు, ఓపెన్ జిమ్, మినీ క్యాంటీన్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, ఇర్రీ నరసింహారావు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు, కర్ల జోజి, తమ్మిశెట్టి నరసింహారావు, సతీష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

వాగ్దేవి నర్సింగ్ కళాశాలలో న్యూట్రిషన్ ఫుడ్ ఫెస్ట్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని వాగ్దేవి నర్సింగ్ కళాశాలలో సెకండ్ ఇయర్ బిఎస్‌సి నర్సింగ్ స్టూడెంట్స్ న్యూట్రిషనల్ ఫుడ్‌ఫెస్ట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. మనం తీసుకునే ఆహార పదార్థాల్లో ఏ ఆకుకూరలు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్ వంటి ఆహార పదార్థాల్లో ప్రోటీన్స్, విటమిన్స్, కార్బోహైడ్రేట్స్ అండ్ ఎంజైమ్స్ వంటి పోషక విలువలు ఏ విధంగా ఉంటాయి అనేది ప్రదర్శించారు. భారతదేశంలో పోషకాహార లోపం వల్ల 60 శాతం పేద ప్రజలు వివిధ రకాల వ్యాధులకు లోనవుతున్నారు. వారికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఏ విధంగా తీసుకోవాలని అవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జూనియర్ విద్యార్థినులకు ఈ పోషక విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి కళాశాల కరెస్పాండెంట్ సరిత, ప్రిన్సిపాల్ బుస్సా సురేష్, డైరెక్టర్ కె.ఎస్.ఆర్.నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీ ఈశ్వరి, ప్రవీణ, గ్రీష్మ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో సమస్యలు పరిష్కారం

తిరువూరులో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం

ప్రజాశక్తి - మైలవరం : రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్ మనోవర్తి బ్యాంక్ కేసులను పరిష్కారం చేసుకొని సమయం డబ్బు ఆదా చేసుకోవాలని మైలవరం మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జడ్జ్ ఎం.శైలజ అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 245 కేసులు పరిష్కారం అయినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏడి ప్రసాద్, న్యాయవాదులు ముల్లంగి రవికుమార్, ఎంతనోజ్, భావన, దినేష్ బి.కృష్ణ కిషోర్, కోర్టు సూపరిండెంట్ బి.రంగనాయక, స్వచ్ఛంద సంస్థ రమేష్, కక్షిదారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ లో 739 కేసులు పరిష్కారం

తిరువూరు : స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అదాలత్ లో 727 క్రిమినల్ కేసులు 12 సివిల్ కేసులను పరిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షు లు వాకదాని లక్ష్మీనారాయణ తెలిపారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి గౌసుద్దీన్, ఏపీపీ బడేమియా, న్యాయవాదులు సంకురాత్రి జనార్దన్ రావు, పల్లెపాటి శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు.

నందిగామ : నందిగామలో జరిగిన లోక్ అదాలత్‌లో శనివారం 344 కేసులు పరిష్కారం కాగా, 16 మోటారు కేసుల్లో బాధితులకు రూ.83 లక్షలు నందిగామ 16వ అదనపు న్యాయస్థానం జిల్లా జడ్జి పి.శ్రీనివాసరావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. సివిల్ దావాలు 18, క్రిమినల్ కేసులు 228, వివాహ సంబంధ కేసులు 5, ప్రీలిటిగేషన్ కేసులు 10, ఎక్సైజ్ కేసులు 67, వెరసి 344 కేసులు పరిష్కారం చేశారు. సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు విద్యా సాగర్, ఎసిపి తిలక్, ఎపిపి రంగారావు, సీనియర్ న్యాయవాదులు కృష్ణారావు, జూనియర్ సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో విద్యార్థినికి గాయాలు

ప్రజాశక్తి - జి.కొండూరు : జి.కొండూరులోని పినపాక రోడ్డులో నివాసం ఉంటున్న ఆదిశంకర్, ప్రశాంతి కుమార్తె గుర్రం సోనీ వాకులమ్మ (13) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏడో తరగతి చదువుతుంది. విద్యార్థిని సోదరుడు వారి వీధిలో ఆటలాడుతుండగా ఇంటికి తీసుకొచ్చే ప్రయత్నంలో కుక్కలు విద్యార్థినిపై దాడి చేశాయి. ఈ దాడిలో ఆమె ఎడమ చేతికి గాయాలయ్యాయి. తల్లిదండ్రులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి ఆమెకు వైద్యం అందించారు. 20 రోజుల క్రితం ఈమె సోదరుడు గుర్రం చరణ్ సాయి వెంకట్ (11) కుక్కల దాడిలో గాయపడ్డాడు. కుక్కల బెడద ఉందని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడంలేదని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: అల్ట్రాటెక్ వారి సౌజన్యంతో జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు గ్రామంలో నిర్మించిన నూతన మినరల్ వాటర్ ప్లాంట్‌ను అల్ట్రాటెక్ ఎంఎస్‌వి.సతీష్‌తో కలిసి ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీరాం చిన్నబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో యాత్రికుల సౌకర్యార్థం జరిగే నిత్యాన్నదానికి అడసర్లపాడు గ్రామం, వేంసూరు మండలం, తెలంగాణా వాస్తవ్యులు గాదే రమేష్, విజయలక్ష్మీ రూ.10,116లు విరాళంగా ఇచ్చారు. దేవస్థాన వంశపారం పర్యధర్మకర్త, డాక్టర్ వి.యల్.ఇందిరాదత్తు, కార్యనిర్వ హణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిత్యా అన్నదాన పథకానికి ఖమ్మం వాస్తవ్యులు మిరియాల వెంకట కష్ణ మోహన్, నాగరాజుకుమారి దంపతులు రూ.10,116 లు విరాళంగా అందజేశారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

కృష్ణాజిల్లాలో సాగునీటి సంఘాలకు నిర్వహించిన ఎన్నికల్లో స్వల్ప ఘటనలు మినహా అన్ని చోట్ల ప్రశాంతంగా జరిగాయి. పెడనలో టిడిపి బలపర్చిన అభ్యర్థికి రెండు ఓట్లు రాగా స్వతంత్ర్య అభ్యర్థికి పది ఓట్లు వచ్చాయి. దీంతో ఆవేదనకు లోనైన టిడిపి అభ్యర్థి పోలింగ్ విధులు నిర్వహిస్తన్న ఎన్నికల అధికారిపై దాడికి దిగాడు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలం లోని మూడు సాగునీటి సంఘాలకు శనివారం నిర్వహించిన ఎన్నికలలో మూడింటిని కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. మండలంలోని మోదుమూడి, అశ్వరావుపాలెం, వేకనూరు గ్రామాలకు సాగునీటి సంఘాల ఎన్నికలు జరగగా మూడు సంఘాలను కూటమి నాయకులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అశ్వరావు పాలెం గ్రామం సాగునీటి సంఘానికి ఆ గ్రామ టిడిపి కన్వీనర్ దాసినేని శ్రీనివాసరావు అధ్యక్షుడిగా ఎన్నికవ్వగా ఉపాధ్యక్షుడిగా రేపల్లె వెంకటేశ్వరరావు (అంకమ్మరావు)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మోదిమూడి సాగునీటి సంఘానికి బచ్చు వెంకట్ నాథ్ అధ్యక్షుడిగాను గాజుల వెంకట నాగమల్లేశ్వరరావు ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కాగా వేకనూరు సాగునీటి సంఘానికి భోగాది రాజ్ కుమార్ అధ్యక్షుడిగాను ఉపాధ్యక్షుడిగా పద్మనాభం ఎన్నికయ్యారు. ఈ మూడు సాగునీటి సంఘాలకు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తన కార్యాలయం వద్ద శాలువాలు కప్పి సత్కరించారు.

చిక్కవరం వడ్డు చెరువు సంఘం అధ్యక్షులుగా పాండురంగారావు ఎన్నిక..

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం చిక్కవరం వడ్డు చెరువు నేటి సంఘం అధ్యక్షులుగా చిట్టినేని పాండు రంగారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కొణతం మోహన్ రావు ఎన్నికయ్యారు. నూతన కమిటీకి పత్రాలను ఎన్నికల అధికారి అందజేశారు. గ్రామ సర్పంచ్ అన్నే లక్ష్మణరావు చెరువు నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు, మండల పరిధిలో 6 నీటి వినియోగదారుల సంఘాలలోని 72 ప్రాదేశిక నియోజక వర్గాలకు ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఉయ్యూరు నీటివినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా గండిగుంటకు చెందిన నాదెళ్ల యుగందర్ ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా గరికపర్రుకు చెందిన కాసరనేని వెంకటేశ్వరరావు (వాసు) ఎన్నికయ్యారు. ముదునూరు సంఘ అధ్యక్షుడుగా కలపాలఫణిప్రకాశ్, ఉపాధ్యక్షుడుగా నీలపాల రాధాకష్ణ కలవపాముల సంఘానికి అధ్యక్షుడుగా వెల్లంకి రామమోహనరావు, ఉపాధ్యక్షుడుగా కామాళ్ల సత్యనారాయణ, సాయిపురం సంఘానికి ముదునూరుకు చెందిన తుమ్మల సురేశ్, ఉపాధ్యక్షుడుగా సాయిపురంకు చెందిన గౌరి ఎర్తి నాగేశ్వరరావు, పెదఓగిరాల సంఘానికి అధ్యక్షుడుగా పెదఓగిరాలకు చెందిన గుంటక నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడుగా బొడ్డపాడుకు చెందిన గుర్రాల సర్వేశ్వరరావు, కుందేరు రు సంఘానికి అధ్యక్షుడు గొరిపర్తి సాంబశివరావు, ఉపాధ్యక్షుడు రామిశెట్టి వెంకట నరసింహారావు ఎన్నికైనట్టు తహసీల్దార్ సురేశ్కుమార్ తెలిపారు. నీటి వినియోగ దారుల సంఘాలకు ఎన్నికైన వారంతా టీడీపీకి చెందిన వారే. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని పెనమకూరు, వల్లూరుపాలెం గ్రామాలలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో అధ్యక్ష,ఉపాధ్యక్ష పదవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని తాసిల్దార్ కుసుమకుమారి తెలిపారు. పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నీటి సంఘ ఎన్నికలో అధ్యక్షులుగా రామినేని వెంకటరామారావు, ఉపాధ్యక్షులుగా డొక్కు వీర శ్రీనివాసరావు ఎన్నికయ్యారని తెలిపారు. వల్లూరుపాలెం నీటి సంఘం అధ్యక్షులుగా కాట్రగడ్డ రవీంద్రబాబు, చాగంటి బసవ రెడ్డి ఎన్నికయ్యారని ఆమె తెలిపారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి మండలంలో ముంజులూరు ప్రెసిడెంటూగా గుడిసేవ శ్రీరామ్మూర్తి, వైస్ ప్రెసిడెంట్ గా కోనపరెడ్డి సత్యనారాయణ ఎన్నికయ్యారు. అలాగే పెద్ద తుమ్మిడికి అబ్బూరి కిరణ్ కుమార్ ప్రెసిడెంట్‌గా, వైస్ ప్రెసిడెంట్ గా దూడల వెంకట సీతమ్మ, అర్తమూరుకు కంటమనేని మురళి ప్రెసిడెంట్‌గా, వైస్ ప్రెసిడెంట్ గా మిరియాల వెంకట సూరి, ములపర్రుకు చింత వెంకటేశ్వరరావు ప్రెసిడెంట్‌గా, వైస్ ప్రెసిడెంట్‌గా గౌరిశెట్టి వెంకట సురేష్‌బాబు ఎన్నికయ్యారు. బంటుమిల్లికి బడుగు వెంకటేశ్వరరావు ప్రెసిడెంట్ గా వైస్ ప్రెసిడెంట్ గా మల్ల వెంకటలక్ష్మి ఎన్నికయ్యారు. మల్లేశ్వరంకు ప్రెసిడెంట్‌గా బొర్ర కాశి విశ్వేశ్వరావు, వైస్ ప్రెసిడెంట్ గా గంగమోలు రమేష్ ఎన్నికయ్యారు. అలాగే పెందూరు నీటి సంఘాల ఎన్నిక వాయిదా పడింది.

పెడనలో రసాభాస

ప్రజాశక్తి-పెడన : పెడనలో రసాభాసగా జరిగాయి. టిడిపి నాయకులు నియమించిన అభ్యర్థులే ఓటమి పాలవడంతో చేసేదిలేక అధికారుల చేత వాయిదాలు వేయించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెడన మండలంలో 120 నీటి సంఘ సభ్యులు ఉన్నారు. ఒక్కొక్క పోలింగ్కు 12 మంది చొప్పున 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే వీటిలో 9 పోలింగ్ కేంద్రాల్లో 108 మంది ఏకగ్రీవం ఎన్నికయ్యారు. నందిగామ సబ్ డివిజన్ మూడో నెంబర్లో మాత్రం టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన అభ్యర్థి ఘోర ఓటమి పాలయ్యాడు. ఈ సబ్ డివిజన్లో టిడిపి నాయకులు బలపరిచిన పామర్తి వెంకటేశ్వరరావు కు కేవలం రెండు ఓట్లు మాత్రమే రాగా ఇండిపెండెంట్గా పెండెంట్ గా నిలబడిన పోటీ చేసిన పామర్తి బ్రహ్మయ్యకు 10 ఓట్లు వచ్చాయి. ఈ క్రమంలో పామర్తి వెంకటేశ్వరరావు ఆవేదనకు లోనై ఆ సెగ్మెంట్లో పోలింగ్ నిర్వహిస్తున్న ఎన్నికల అధికారి మధు శేఖర్ పై దాడికి దిగాడు. ఈ దాడిలో మధు శేఖర్ కు చేతికి గాయం అయింది. అంతేకాకుండా ఎన్నికలకు సంబంధించిన ధ్రువపత్రాలను కూడా చించి వేసేందుకు ప్రయత్నాలు చేశాడు. ఈ క్రమంలో కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల మండలంలోని ఆరు సాగునీటి సంఘాల్లో నాలుగు టీడీపీ, రెండు జనసేన పార్టీ సయోధ్య కుదుర్చుకున్నారు. ఒకే నామినేషన్ దాఖలు కావటంతో అన్ని సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. మల్లాయి చిట్టూరు సాగునీటి సంఘ అధ్యక్షులుగా ఆవుల వెంకట నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా గోగినేని కోటేశ్వరరావు ఎన్నుకున్నారు. లంకపల్లి సాగునీటి సంఘ అధ్యక్షులుగా పరిశె చలపతి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా బోనం చిన్నబాలరాజులు ఎన్నుకున్నారు. శ్రీకాకుళం సాగునీటి సంఘ అధ్యక్షులు సుగ్గున రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షునిగా కోడి రాధాకష్ణను ఎన్నుకున్నారు. ఘంటసాల సాగునీటి సంఘ అధ్యక్షులుగా అయినపూడి భాను ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికకాగా, ఉపాధ్యక్షులుగా పర్వతనేని రామకష్ణ ప్రసాద్ ను ఎన్నుకున్నారు. పాపవినాశనం సాగునీటి సంఘం అధ్యక్షులుగా బోయిన నాగేంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా రాజులపాటి నాగమల్లేశ్వరరావును ఎన్నుకున్నారు. **ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండలంలో తెలుగుదేశం పార్టీ తరపున నాలుగురు, జనసేన పార్టీ తరపున ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గూడూరు గ్రామంలో నీటి సంఘం చైర్మన్ గా పోతన స్వామి వైస్ చైర్మన్ గా వీరమల్లు శ్రీహరి బాబు, తరకటూరు చైర్మన్గా ఎర్ర పోతూ అయ్యప్ప (జనసేన) వైస్ చైర్మన్ గా ధోనిపూడి సతీష్,కంచ కోడూరు నీటి సంఘం చైర్మన్గా కటకం నాగమల్లేశ్వరరావు, వైస్ చైర్మన్ గా ముచ్చు వెంకట శ్రీనివాసరావు,మల్లవోల్లు చైర్మన్గా బత్తిన వీరబాబు , వైస్ చైర్మన్ గా పడవల నాగరాజు,కొక నారాయణ పాలెం చైర్మన్గా దాసరి ఉమా సాయిరాం (జనసేన) వైస్ చైర్మన్ గా చిట్టి బొమ్మ నాని బాబు,ముక్కోల్లు చైర్మన్గా వాకా శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌గా సమ్మెట నాగభూషణం(నాని) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలం చిన్నాపురం చైర్మన్‌గా చలమలశెట్టి వెంకటరమణ, వైస్ చైర్మన్ యార్లగడ్డ మునేశ్వరరావు, పోతి రెడ్డిపాలెంలో చైర్మన్ గా సాయన శివనారాయణ, వైస్ చైర్మన్ గా పరింకాయల ప్రభాకర్‌లు ఎన్నికయ్యారు.అరిసేపల్లి లో చైర్మన్ గా చండిక ఉపేంద్ర ,అలాగే పెదయాదర నీటి సంఘం 9/7లో మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు వక్కపట్ల శ్రీనివాసరావు, కంచర్లపల్లి మోహన్ బాబు ఆధ్వర్యం లో చైర్మెన్ గా గంజాల శ్రీరాములు, వైస్ చైర్మన్ గా కంచర్లపల్లి శ్రీ వెంకట వరప్రసాద్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** పెంజెంద్ర నీటి సంఘం అధ్యక్షుడిగా బొప్పన సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షుడిగా కాసరనేని ప్రసాదరావు ఎన్నికయ్యారు. వడ్లమన్నాడు అధ్యక్షుడిగా పామర్తి శ్రీరామ మూర్తి (ఉలవలపూడి) ఉపాధ్యక్షుడిగా పామర్తి సీతారామయ్య, విన్నకోటనీటి అధ్యక్షుడిగా అడుసుమిల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా కోనపరెడ్డి నాగరాజు, అంగలూరు అధ్యక్షునిగా మళ్లీ వెంకట రామారావు, ఉపాధ్యక్షుడిగా చాపరాల సుధాకర్ ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు మండల పరిధిలో ఈడుపుగలుకు దేవినేని రత్నభూషన్, తెన్నేరుకు యార్లగడ్డ రాజారావు, కుందేరుకు కలకోటి సుబ్బారెడ్డి, కొలవెన్నుకు తుమ్మల జగదీష్, పెరవలి సుబ్బారావు,గొడవర్రుకు యలమంచిలి శ్రీనివాస్, ఉప్పులూరుకు కొనగళ్ళ సుబ్బారావు, వేల్పూఉకు పామర్తి లవకుమార్‌లు ఎన్నికయ్యారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల సంఘం అధ్యక్షులుగా నాదెండ్ల సుబ్రహ్మణ్యం, కపిలేశ్వరంకు కొల్లిపర వెంకటేశ్వరరావు, మేడూరుకు మైనేని పూర్ణచంద్రరావు, చొరగుడికి తిరుమల శెట్టి శ్రీనివాసరావు, పెనుమత్సకు స్వరూపనేని రామకష్ణ ప్రసాద్, హనుమంతపురంకు ప్రసాద్‌లు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరికి మండల తహసీల్దార్, టిడిపి మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావులు అభినందనలు తెలిపారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** పెదకళ్ళేపల్లి ఒకటి సాగునీటి సంఘం ఎన్నికల్లో రహస్య ఓటింగ్ జరపాల్సి వచ్చింది. డైరెక్టర్లందరూ ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎన్నుకోవడానికి ఎన్నికల అధికారి జంగం స్వర్ణ భారతి ఓటింగ్ నిర్వహించారు. చివర వరకు ఆసక్తి రేకెత్తించిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా నిడమానూరు దిలీప్ కుమార్, ఉపాధ్యక్షులుగా నాదెళ్ల రాజేష్ ఎన్నికయ్యారు. కోసూరు వారి పాలెం అధ్యక్షుడుగా భోగిరెడ్డి సాంబశివరావు, మోపిదేవి అధ్యక్షులుగా వేములపల్లి పిచ్చేశ్వరరావు ,కొక్కిలిగడ్డ కొత్తపాలెం అధ్యక్షులుగా ఎం మల్లేశ్వరావు ఎన్నికయ్యారు. **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) :** బాపులపాడు మండలం రంగన్నగూడెం సాగు నీటి వినియోగదారుల సంఘానికి నాలుగోసారి అధ్యక్షుడుగా ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి కొమ్మ విజయ్ ధవీకరణ పత్రాన్ని ఆళ్ళకు అందజేశారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండలంలో మొత్తం 168 టీసీలకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వగా 156మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తహసీల్దార్ చెప్పారు. మిగిలిన 12 మంది అభ్యర్థులు ఎవరు పోటీ చేయకపోవడం వలన సదరు టీసీలను ఖాళీగా చూపించి జిల్లా కలెక్టర్ కి నివేదిక పంపినట్లు తెలిపారు.

గన్నవరం మండలం చిక్కవరంలో...

అవనిగడ్డ మండలంలో ఎన్నికైన వారిని అభినందిస్తున్న బుద్ధప్రసాద్

ఘంటసాల మండలంలో...

మచిలీపట్నంలో ఎన్నికైన వారిని అభినందిస్తున్న దృశ్యం

పమిడిముక్కల మండలంలో ఎన్నిక పత్రం అందిస్తున్న దృశ్యం

ఆయాల జీతాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల ప్రభుత్వ స్కూల్ శానిటేషన్ ఆయాల వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సర్వ సభ్య సమావేశం 14న ఇబ్రహీంపట్నం సిఐటియు ఆఫీసులో శానిటేషన్ ఆయా పి.సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్, సిఐటియు మండల ఉపాధ్యక్షురాలు కుంచం రాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ శానిటేషన్ ఆయాలు, నైట్ వాచ్‌మెన్‌లకు తక్షణమే 5 నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ జీతానికి పని చేస్తున్నారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఇబ్రహీంపట్నం మండల ప్రభుత్వ స్కూల్ ఆయాలు, నైట్ వాచ్‌మెన వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షురాలిగా ప్రత్తిపాటి. సుజాత, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ వెంకట రమణ, కోశాధికారిగా ముత్యాల.లక్ష్మీ, వైస్ ప్రెసిడెంట్స్‌గా ఓర్సు.కృష్ణ కూమారి, లంకే ఈశ్వరమ్మ జాయింట్ సెక్రటరీగా బేతపూడి సుబ్రహ్మణ్యం, యదాల మణి, కమిటీ సభ్యులుగా తురక అప్పమ్మ. పరగటి తిరుపతమ్మ, కంటి శాంతి గుంజ లక్ష్మీ, బేతపూడి శివకుమారి, షేక్ ఫాతిమా, ఉప్పతల దుర్గారావు, శ్రీనివాసరావు, సిహెచ్ నయోమి, కె భానులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి. గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి, సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి ప్రతి సంవత్సరం 2 జతలు యూనిఫాం, కుట్టిన ఖర్చులు కూడా ఇవ్వాలి. ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని తీర్మానం చేశారు.

వైసిపి వారిపైనే కేసులు నమోదు చేయడం అన్యాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గ పరిధిలోని చల్లపల్లి మండలంలో పోలీసులు రెవెన్యూ అధికారులు కేవలం వైసీపీకి చెందిన ట్రాక్టర్ యజమానులపై మాత్రమే కేసులు నమోదు చేయడం అక్రమమని తక్షణమే వాటిని నిలిపివేయాలని వైసీపీ అభిమాని యువ నాయకులు బడే గౌతం సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్న కష్ణా నది పరివాహక ప్రాంతంలో అధిక భాగం సి ఆర్ జెడ్ పరిధిలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇసుక బుసక మన ప్రాంతంలో అక్రమంగా వందలాది ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా తరలిస్తున్నా అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడం తగదన్నారు. వ్యవసాయ పనులు అనంతరం ట్రాక్టర్లను కడిగి శుభ్రపరచుకొనే నిమిత్తం నదిలోకి వెళ్లిన చల్లపల్లి మండలంలోని నడకుదురు పురిటిగడ్డ, నిమ్మగడ్డకు చెందిన వైసిపి నాయకులను ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు.

ఆకట్టుకున్న కళారూపాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ కనకదుర్గమ్మ వారి భవానీ మండల దీక్షలను పురస్కరించుకుని కలశజ్యోతి ఊరేగింపు శనివారం సాయంత్రం శివరామనామ క్షేత్రం ప్రాంగణం సకల కళార్చనలతో శోభిల్లింది. శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సనాతన ధర్మప్రచారం, ఆధ్యాత్మిక వ్యాప్తి కొనసాగింది. ఆధ్యాత్మిక, ధార్మిక, ప్రాచీన, సంప్రదాయ కళా ప్రదర్శనల మేళవింపులో వికారాబాద్ అటవీ ప్రాంతానికి చెందిన గిరిజనుల కొమ్ముకోయ నత్యం (కొమ్ము డోలు) కేరళ రాష్ట్రంలోని పాలక్కాడ్‌కు చెందిన సంప్రదాయ చెండా మేళం -పంచ వాయిద్యం, తూర్పు గోదావరి పిఠాపురంకు చెందిన సంప్రదాయ గరగ నత్యం, రాజమండ్రి, ఏలూరు, విజయవాడకి చెందిన మహిళా కోలాట నత్య బందాలు, కష్ణా జిల్లా గరికపర్రుకి చెందిన జానపద డప్పులు (తప్పెట్లు) కళా బందం, అమలాపురంకి చెందిన వీరనాట్యం (వీరభద్ర నృత్యం) బందం, విజయవాడకి చెందిన శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ నాట్యాచార్య సప్పా శివ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి, పరమేశ్వరుని వేషధారణతో కూచిపూడి కళాకారులు ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామారావు కళా బృందాలను అభినందించారు.

ఆందోళనలో పింఛనుదారులు !!

కూటమి ప్రభుత్వం నిర్వహించిన సర్వేతో పింఛన్‌దారుల్లో ఆందోళన బయలుదేరింది. రానున్న కాలంలో తమ పింఛన్ ఉంటుందా? ఊడుతుందా? అనే సందేహంలో నలిగిపోతున్నారు. ఇప్పటి వరకు ఎంతో కొంత ఆసరాగా ఉన్న పింఛన్... అది కాస్త పోతుందేమోననే దిశగా పింఛన్ దారులు మదనపడుతున్నారు. ప్రస్తుతం పొందుతున్న పింఛన్ దారుల్లో అర్హులు ఎంత మంది ఉన్నారు... అనర్హులు ఎంత మంది ఉన్నారని తేల్చడానికనే పేరుతో ఈ నెల 9,10 (సోమ, మంగళ) వారాల్లో ఉమ్మడి కృష్ణాజిల్లాలో రెండు ప్రాంతాల్లో నిర్వహించిన సర్వే పలు సందేహాలకు తావిచ్చేలా తయారయింది. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లాలోని విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని కరకట్ట సచివాలయం పరిధి, అలాగే కృష్ణాజిల్లాలోని గుడివా మండలం బొమ్ములూరు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, వీటి పరిధిలోని పింఛన్‌దారుల ఇళ్లకు వెళ్లి సర్వే నిర్వహించారు. కరకట్ట సచివాలయం పరిధిలోఉన్న 378 పింఛన్ దారులను తొమ్మిది బృందాలు, అలాగే బొమ్ములూరు గ్రామంలో 12 బృందాలు (ఒక్కొక్క బృందంలో ఒక మండల స్థాయి గజిటెడ్ అధికారి, ఒక సచివాలయ ఉద్యోగి) సర్వే నిర్వహించాయి. అయితే ఈ బృందాల్లోని పలువురు అధికారులు, సచివాలయ ఉద్యోగులు వేరే ప్రాంతం నుంచి విచ్చేసి ఇక్కడ సర్వే నిర్వహించారు. ఈ ప్రక్రియ జరిగి వారం రోజులవుతున్నా... సర్వేకు సంబంధించిన వివరాలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు అత్యంత గోప్యంగా ఉంచారు. ఈ సర్వేలో వెల్లడయిన అంశాల ఆధారంగా... దీనిని ప్రామాణికంగా తీసుకొని... ఉమ్మడి కృష్ణాజిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సర్వే నిర్వహించి, పింఛన్లను వడపోతపోసే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనే చర్చ పింఛన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరిలో మొదలైంది. ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వం దారిలోనే నడుస్తూ... లేనిపోనీ పలు నిబంధనలు విధిస్తూ... తమ వ్యతిరేక వర్గమనో... వేరే పార్టీకి చెందిన వారనో... తమకు ఓటు వేయలేదనో... విపక్షాలకు అనుకూలంగా ఉంటున్నారనే ఆలోచనలతోనో... అన్ని రకాలుగా అర్హులయినా కానీ పింఛన్లు పీకేసే పనికి ఈ ప్రభుత్వం పూనుకుందనే విమర్శ బాహాటంగా వినిపిస్తుంది. పింఛన్ దారుడు మూడు ఎకరాల మాగాణికన్నా ఎక్కువ విస్తీర్ణం భూమి కలిగి ఉన్నాడా? 300 యూనిట్ల కన్నా ఎక్కువుగా విద్యుత్ వినియోగిస్తున్నారా? కుటుంబ ఆదాయం, కుటుంబంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి, పింఛన్‌దారులు ఎవరైనా ఉన్నారా? ఎన్ని చదరపు అడుగుల విస్తీర్ణంలో గృహంలో నివశిస్తున్నారు? కుటుంబ ఆదాయం, ఆదాయ పన్ను చెల్లిస్తున్నారా తదితర అంశాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు. ప్రస్తుతం ఇస్తున్న పింఛన్ల భారాన్ని తగ్గించుకునేందుకు ఇటువంటి లేనిపోనీ నిబంధనలు సాకుగా చూపి ఎక్కువ మొత్తంలో తొలగించే ప్రమాదం లేకపోలేదని గత ప్రభుత్వాల అనుభవాలను గుర్తు చేస్తున్నారు. సామాజిక పింఛన్లను మూడు వేల నుంచి నాలుగు వేలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెంచింది. అలాగే వికలాంగ, ఆరోగ్య పింఛన్లకు ఇస్తున్న డబ్బును కూడా పెంచింది. అయితే ఇదే క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఆరు మాసాల వ్యవధిలో నూతనంగా లబ్ధిదారుల దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించలేదు. వృద్ధులు, వికలాంగులు, మూగ, చెవిటి, వంటరి మహిళలు, వితంతువులు, పెరాలసిస్‌తో తీవ్రంగా బాధపడేవారు... ఇలా పలు రూపాల్లో వందల మంది పింఛన్లకు అర్హులయిన వారు ఉమ్మడి కృష్ణా పరిధిలో ఉన్నారని పలు సర్వేలు తేటతెల్లం చేస్తున్నాయి. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రతి సచివాయం పరిధిలో పింఛను కోసం దరఖాస్తులు చేసుకుంటున్నా వాటిని పరిగణన లోకి తీసుకోని వైనం నెలకొంది. అయితే అర్హులయిన వీరందరికీ పింఛన్ ఇవ్వాలంటే ఉన్న వాటిని సగానికి సగం పీకేసే మార్గం దిశగా కూటమి ప్రభుత్వం పలు ప్రయోగాలు చేస్తుందనే విమర్శ లేకపోలేదు. ఈ క్రమంలోనే పైలెట్ ప్రాజెక్టుగా గత సోమ, మంగళవారాల్లో నిర్వహించిన సర్వే మాటున ఎంత మందిని తొలగిస్తారోననే భయాందోళనను పింఛన్‌దారులు వ్యక్తం చేస్తున్నారు.

వీక్షణం

- విహెచ్‌ఆర్

మునేటి తీరాన దీక్షా విద్యార్థుల సందడి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మునేటి తీరాన స్టెపులతో దీక్షా విద్యార్థులు అదరగొట్టారు. ఉత్సాహభరితంగా దీక్షాకాలేజీ గార్డెన్ పార్టీ శనివారం జరిగింది. నందిగామ మునేటి తీరాన గల భద్రయ్య మామిడి తోటలో దీక్షాకాలేజి గార్డెన్ పార్టీ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా దీక్షా కళాశాల ప్రిన్సిపాల్ హానిఫ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు కొద్ది పాటి సరదాగా గడపటానికి, అట విడుపు కోసం గార్డెన్ పార్టీ ఏర్పాటు చేశామని వివరించారు. అనంతరం వివిధ కేటగిరిలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి కళాశాల మాజమాన్యం బహుమతులు అందజేసింది. ఈ కార్యాలయంలో అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఎలక్ట్రికల్ బస్సులు ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యుత్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అశోక్ లేలాండ్ సంస్థ అనుబంధం, హిందూజా గ్రూపు సంస్థ విద్యుత్తు బస్సులు, తేలిక పాటి వాణిజ్య వాహనాలు తయారు చేసి ఆవిష్కరించినట్లు సంస్థ చైర్మన్ అశోక్.పి తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతన విద్యుత్ వాహనాలను పరిచయం చేశారు.అనంతరం మాట్లాడుతూ స్విచ్ మొబిలిటీ లిమిటెడ్ వారు రెండు రకాల విద్యుత్‌తో నడిచే సిటీ బస్సులు స్విచ్ ఈ వి 12, మ స్విచ్ ఈ1 తయారు చేసారని తెలిపారు. ఈ బస్సులు భారదేశం, ప్రపంచం కోసం దేశీయంగా తయారుచేబడ్డాయన్నారు. స్విచ్ మొబిలిటీ లిమిటెడ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ బస్సులను చక్కని రహదారి మౌలిక సదుపాయాలకు అనుగుణంగా రూపొందించినట్లు చెప్పార. వాహన కాలుష్యాన్ని నివారించుటకు స్విచ్ ఈ వి.12 ప్రారంభించినట్లు తెలిపారు.

సౌత్ ఇండియా పవర్ లిఫ్టర్ విజేతకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఇటీవలే తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో జరిగిన సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన సురేష్‌ను ఎంఎల్‌ఎ రాజగోపాల్ తాతయ్య శనివారం అభినందించారు. జగ్గయ్య పేట పట్టణం 22 వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు కుమా రుడు సురేష్ 93 కేజీల విభాగంలో ఎక్విప్డ్ ప్రథమ స్థానం గోల్డ్ మెడల్‌ను, అన్ ఎక్విప్డ్‌లో తృతీయ స్థానంలో బ్రౌన్జ మెడ ల్‌ను సాధించాడు. ఈ సందర్భంగా శని వారం ఎంఎల్‌ఎను ఆయన నివా సంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య సురేష్‌ను అభినందించి మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఎంఎల్‌ఎ అన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎకు అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ దొడ్డ దినేష్, ఐ జిమ్ కోచ్ కొండకు సురేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విజయవంతంగా పిల్లల గుండె శస్త్ర చికిత్సలు

ఆంధ్రా హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు పి.వి.రామారావు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆంధ్ర హాస్పటిల్స్, హీలింగ్ లిటిల్ హార్ట్స్, యుకె చారిటీ సౌజన్యంతో ఇటీవల నిర్వహించిన 33వ ఉచిత పిల్లల గుండె సర్జరీలు విజయవంతంగా జరిగాయని ఆంధ్రా హాస్పటల్ డైరెక్టర్, ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు పి.వి.రామారావు తెలిపారు. నగరంలోని అంధ్ర హాస్పిటల్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పిల్లల గుండె సర్జరీలకు సంబంధించి డిసెంబర్ 9వ తేదీ నుంచి 14 వరకు జరిగాయని కార్యక్రమంలో డాక్టర్ నెల్సన్ ఒలివర్ డేవిడ్, పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్, క్వీన్స్ ల్యాండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్, ఆస్ట్రేలియా, డాక్టర్ క్రిస్టియన్ అలెగ్జాండర్, పిడియాట్రిక్ కార్డియాక్ ఇంటెన్సివిస్ట్, స్టువర్ట్ హ్యారి, హన్నా ఎలిజబెత్, మోర్టాన్ తదితరులు ఇక్కడకు వచ్చి హార్ట్ అండ్ బ్రెయిన్ ఆంధ్ర హాస్పిటల్స్ కార్డియాక్ సర్జన్ నాగేశ్వర రావు, పిల్లల కార్డియాక్ సర్జన్ సాయిరామ్‌తో కలిసి, ఆంధ్ర హాస్పిటల్స్‌లో 16 పిల్లల గుండె ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. అత్యంత క్లిష్టమైన గుండె జబ్బులు – టెట్రాలజీ అఫ్ ఫాలో, డివొఆర్‌వి పల్మనరీ ఎట్రిసియా, పిఎపివిడి, పిఏ బాండింగ్ మరియు ఇతర క్లిష్టమైన గుండె ఆపరేషన్లు ఈ క్యాంపులో నిర్వహించినట్లు చెప్పారు. గత పది సంవత్సరాల నుండి ఇప్పటివరకు 33సార్లు ఆంధ్ర హాస్పిటల్స్‌కు వచ్చి పిల్లలకు గుండె సర్జరీలు విజయవంతంగా చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక పిల్లల కార్డియాక్ సర్జరీలు నెలకు 50 నుంచి 60 ఆపరేషన్లు చొప్పున సంవత్సరానికి 600 పిల్లల గుండె ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 4000 ఆపరేషన్లు పైన, ఇంటర్వెన్షన్స్ విజయవంతంగా చేసినట్లు చెప్పారు. ఇన్ని పిల్లల గుండె ఆపరేషన్లు విజయవంతంగా చేయటానికి ఆంధ్ర హాస్పిటల్స్ డాక్టర్ విక్రమ్ ఆధ్వర్యంలో పిడియాట్రిక్ కార్డియాలజీ టీం, నవజాత శిశువుల, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ టీమ్స్ కృషితోనే సాధ్యపడిందని డాక్టర్ పివి.రామారావు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్ర హాస్పటిల్స్, హీలింగ్ లిటిల్ హార్ట్స్, యుకె డాక్టర్లు, నర్సులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. క్యాంపును ఆంధ్ర మదర్ అండ్ చైల్డ్ ఫౌండేషన్, వసుధ ఫౌండేషన్, మహేష్ బాబు ఫౌండేషన్, ఎన్‌టిఆర్ వైద్య సేవ సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో వైద్యులు విక్రమ్, నాగేశ్వరరావు, శ్రీమన్నారాయణ, రమేష్, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నీతిమంతులు నిత్యము జ్ఞాపకములో నుందురు. కీర్తనలు 112-6

తృతీయ వర్ధంతి

మంచికి మారుపేరు, సహనశీలి,
మాతవత్సం, పెద్దరికం మూర్తీభవించిన
మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల
పలకరింపుతో అందరి హృదయాలలో
సుస్థిర స్థానం పొంది మాకు
ఆదర్శంగా నిలచి మీరు మా నుండి
దూరమైన మీ మధురస్మృతులు
ప్రతిక్షణం మా మదిలో
మెదులుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
ఆ దేవుని ప్రార్థిస్తూ...
మీ దివ్య ఆశీసులతో మరియు
మీ తీపి జ్ఞాపకాలతో..

కీ॥శే॥ మొండితోక రాజా గ్లోరియస్ గారు
(రిటైర్డ్ టీచర్)
జననం : 11-02-1961 మరణం : 15-12-2021

భర్త :
మొండితోక బాబూరావు

కుమార్తెలు - అల్లుళ్ళు :
ప్రశాంతి - చోరగుడి ప్రవీణ్‌కుమార్ (సింగపూర్)
ప్రవీణ - పెదపూడి జోషి కుమార్ (పూణె)

కుమారులు - కోడళ్ళు :
రాజు మొండితోక - ప్రసన్న
అమల్ కుమార్ మొండితోక - లూయిస్
థామస్ మొండితోక (లేటు) - మేరి

మనుమలు : అజయ్‌బాబు, రోహన్, నిహార్ ఆశిష్
రూహన్, రూహిత్, రియాన్, చైతన్య, శశాంక్

మనుమరాలు :
కీర్తన

తృతీయ జ్ఞాపకార్థ కూడిక : ది. 15-12-2024 ఆదివారం ఉదయం 11-00 గం॥లకు
ఉయ్యూరు, శ్రీనగర్ కాలనీలోని మా స్వగృహమునందు జరుగును.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.